# THE ANDHRA PETROCHEMICALS LIMITED

## సమీకృత నిర్వహణా విధానము

మేము, ది ఆంధ్రా పెట్రోకెమికల్స్ లిమిటెడ్, పెట్రో రసాయనాల ఉత్పత్తి మరియు సరఫరాదారుగా, నాణ్యత, వృత్తిపరమైన ఆరోగ్యం మరియు భద్రతను మా సమగ్ర వ్యాపార సిద్ధాంతములో అంతర్భాగమని గుర్తించాము.

ఈ సమీకృత నిర్వహణ విధానాన్ని తాజాగా సవరించబడిన ISO 9001 & ISO 45001 ప్రమాణాల మేరకు నాణ్యత, వృత్తిపరమైన ఆరోగ్యం మరియు భద్రత (OHS) వ్యవస్థలలో ఈ క్రింది విధానాలకు కట్టుబడి ఉంటాము:

- అత్యుత్తమ నాణ్యమైన ఉత్పత్తులను అందించడం, మా విధానాలు మరియు సేవలను నిరంతరం మెరుగుపరచడం తద్వారా వినియోగదారుల సంతృప్తికి భరోసా.
- సమీకృత నిర్వహణా విధానము యొక్క సామర్థ్యాన్ని నిరంతరం మెరుగుపరచుట ద్వారా మా వినియోగదారులు మరియు ఇతర ఆసక్తిదారుల అంచనాలు నిరంతరం అందుకోవడం.
- సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పని పరిస్థితులను కల్పించుట ద్వారా పని-సంబంధిత ప్రమాదాలు మరియు అనారోగ్య సమస్యల నివారణ.
- వృత్తిపరంగా, ఆరోగ్యం మరియు భద్రత కు వాటిల్లే ఆపదలను తగ్గించడం ద్వారా గాయాల పాలవ్వకుండా ఉండే ఆరోగ్యకర పని వాతావరణాన్ని సృష్టించుట.
- అన్ని చట్టపరమైన మరియు మరే ఇతర నిభంధనలను సంతృప్తిపరచేలా అమలు బాధ్యత.
- అన్ని సంబంధిత ఆరోగ్య, భద్రతా సమస్యల విషయంలో కార్మికులతో సంప్రదింపులు మరియు వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించుట.
- నాణ్యత, వృత్తిపరమైన ఆరోగ్యం మరియు భద్రతకు (OHS) సంబంధించిన లక్ష్యాలు, ఉద్దేశాలు సాధించడానికి కావలసిన సమాచార మరియు అవసరమైన వనరుల లభ్యతకు భరోసా.
- పై విధానము సంస్థలో ఉద్యోగులందరికి తెలియజేయుట.

తేది: 01-12-2023
సంచిక (Rev.): 00

పి. నరేంద్రనాధ్ చౌదరి
మేనేజింగ్ డైరెక్టర్

గమనిక: ఈ విధానము ప్రజలకు వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉంటుంది మరియు ఇతర ఆసక్తి దారులకు వారి అవసరాన్ని బట్టి వెల్లడించబడుతుంది.